క్లుప్తంగా

వసతి గృహాల్లో సమస్యలపై సర్వే


సర్వే చేస్తున్న నాయకులు

నేలకొండపల్లి: ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకునేందుకు కేవీపీఎస్ ఆధ్వర్యాన సర్వే చేపట్టారు. మండల కేంద్రాల్లోని పలు వసతి గృహాలను ఆదివారం సందర్శించి సమస్యలపై ఆరా తీశారు. అనంతరం కేవీపీఎస్ నాయకుడు పి.సత్యనారాయణ మాట్లాడగా పగిడికత్తుల నాగేశ్వరరావు, రామనాథం, భాస్కర్‌రావు, స్టాలిన్, శ్రీను, సురేష్ పాల్గొన్నారు.

నివాళి..


నివాళులర్పిస్తున్న తమ్మినేని, నాయకులు

ఖమ్మంమయూరిసెంటర్: సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు మాదినేని రమేష్ తల్లి భారతమ్మ సంస్మరణ సభ ఆదివారం నగరంలోని మంచికంటి హాల్‌లో నిర్వహించగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, నాయకులు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, యర్రా శ్రీకాంత్, మాచర్ల భారతి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండి రమేష్, బుగ్గవీటి సరళ, బొంతు రాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఐఎన్‌టీయూసీ కమిటీ ఎన్నిక


నియామకపత్రాలు అందజేస్తున్న సీతారాములు

ఖమ్మంవన్‌టౌన్: ఇండియన్ నేషనల్ ట్రేడ్ ఆటో యూనియన్ (ఐఎన్‌టీయూసీ) ఖమ్మం పార్లమెంటరీ, నగర కమిటీలకు నూతనంగా ఎన్నికైన అధ్యక్షులకు జిల్లా అధ్యక్షుడు కొత్తా సీతారాములు ఆదివారం నియామకపత్రాలు అందజేశారు. జిల్లా ఆటో యూనియన్ అధ్యక్షుడిగా నరాల నరేష్ మోహన్ నాయుడు, ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గ ఆటో యూనియన్ అధ్యక్షుడిగా పాల్వంచ క్రిష్ణ, జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడిగా కట్టకూరి ఉమారావు, జిల్లా ఉపాధ్యక్షుడిగా గూడూరి ఉమా మహేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా బొల్లిని నాగరాజు యాదవ్, వేమా సెల్వరాజ్, దేవత గోపాల్, లక్ష్మీనారాయణ, బత్తుల ఉపేంద్ర, సలీంలతో ఇతర కమిటీ సభ్యులకు నియామకపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నగర కార్పొరేటర్ మిక్కిలినేని నరేందర్, పమ్మి వెంకటేశ్వరరావు, ఎండీ.పాషా తదితరులు పాల్గొన్నారు. రానున్న ఆగస్టు 15న జాతీయ జెండావిష్కరణ కార్యక్రమంతో పాటు వైరాలో జరుగనున్న సీఎం రేవంత్‌రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని సీతారాములు కోరారు.

నగరంలో సినిమాలు

తిరుమల	కల్కి
వినోద	శివంభజే
సాయిరాం	తుఫాన్, సూపర్‌డీలక్స్
ఆదిత్య	కమిటీ కుర్రోళ్లు
శ్రీనివాస	రాయన్
సినీ గెలాక్సీ	సింబా

- ఖమ్మం గాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	34	బచ్చలికూర	4
వంకాయ	46		20
బెండకాయ	24	పాలకూర	3
పచ్చిమిర్చి	54		20
కాకర	26	చుక్కకూర	3
బోడ కాకర	180		20
బీర	40	తోటకూర	3
దొండ	30		20
పొట్లకాయ	40	గోంగూర	5
చిక్కుడు	36		20
గోరుచిక్కుడు	30	మెంతికూర	2
క్యాబేజీ	30		20
క్యాలీఫ్లవర్	30	కొత్తిమీర	1
ఆలుగడ్డ	40		30
చామగడ్డ	46	పుదీన	1
క్యారెట్	36		30
బీన్స్	46	-ఖమ్మం వ్యవసాయం	

పైసల్ లేక ఫాగింగ్ బంద్..

గ్రామాల్లో దోమల స్వైరవిహారం
- చెత్తాచెదారం, మురుగుతో పడకేసిన పారిశుద్ధ్యం
- రోగాల బారినపడుతున్న ప్రజలు
- నేడు పారిశుద్ధ్యంపై అధికారులతో మంత్రి పొంగులేటి సమీక్ష

ఖమ్మంరూరల్/నేలకొండపల్లి: ప్రభుత్వం పంచాయతీలకు పైసా విదల్చటం లేదు.. దీంతో ఎక్కడి చెత్త అక్కడే ఉంటుంది. దోమలు స్వైరవిహారం చేస్తున్నాయి. ప్రజలు ఆస్పత్రి బాట పడుతున్నారు.. నిధులు లేక కనీసం ఫాగింగ్ కూడా చేయించలేక కార్యదర్శులు, ప్రత్యేకాధికారులు చేతులెత్తేస్తున్నారు. దీంతో ప్రజలు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. పల్లెలు మంచం ఎక్కుతున్నాయి. పాలేరు నియోజకవర్గంలో పంచాయతీల్లో పారిశుద్ధ్యం అధ్వానంగా తయారైంది. సర్పంచ్‌ల పదవీకాలం అయిన తర్వాత ప్రతీ పంచాయతీకి ఒక ప్రత్యేకాధికారిని నియమించారు. వారి విధులు నిర్వహించటమే కష్టంగా ఉన్న తరుణంలో అదనపు బాధ్యతలు వారికి తలనొప్పిగా మారింది. చాలావరకు పంచాయతీలకు వెళ్లిన పాపానా పోలేదు.

నిధుల లేక అష్టకష్టాలు..

నియోజకవర్గంలో 104 పంచాయతీల్లో కార్యదర్శులు, స్పెషల్ ఆఫీసర్లు ఉన్నారు. నిధులు అందించకపోవటంతో స్పెషల్ ఆఫీసర్లు పంచాయతీల వైపు కన్నెత్తి కూడా చూడటం లేదు. ఇప్పటి వరకు చాలా మంది పంచాయతీ కార్యదర్శులు అప్పులు తెచ్చి నెట్టుకొచ్చినా కొంతమంది కార్యదర్శులు బదిలీ అయ్యి వెళ్లారు. మిగిలిన కార్యదర్శులు, కొత్తగా వచ్చిన వారు కూడా మొహం చాటేశారు. చిన్న పంచాయతీలే కాక, మేజర్ పంచాయతీల్లో అదే పరిస్థితి నెలకొంది. పంచాయతీ ట్రాక్టర్లకు డీజిల్‌కు డబ్బులు లేక కార్యాలయంలోనే ఉంచుతున్నారు. బయటకు రావాలంటేనే కార్యదర్శులు భయపడుతున్నారు. ఇంక ఎంత వరకు అప్పులు తేగలమని, స్థాయికి మించి అప్పులు చేశామని ఆవేదన వ్యక్తం చేస్తూ ఎవరూ ఏమనుకున్నా ఫర్వాలేదు కానీ ఫోన్లు కూడ ఎత్తటం లేదు. గ్రామాల్లో ప్రజలు మాత్రం పంచాయతీ కార్యదర్శులను, కార్మికుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఎవరికి చెప్పుకోవాలో తెలియక..

ప్రజలు ఎదుర్కొంటున్న ఈ సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాక తర్జనభర్జన పడుతున్నారు. మురుగు కాల్వలో నీరు తీసేవారు లేక మురుగు కంపుకొడుతున్నాయి. దీంతో ఏ వీధిలో చూసిన చెత్తాచెదారం పేరుకుపోతున్నాయి. దీంతో దోమలు స్వైరవిహారం చేస్తున్నాయి. ప్రజలు రోగాలతో ఆస్పత్రి బాట పడుతున్నారు. పంచాయతీ పాలకవర్గాల పదవీ కాలం తర్వాత ప్రజలను సమస్యలు వెంటాడుతున్నాయి. తాగు నీటి, వీధిలైట్లు, ఫాగింగ్ సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాక సతమతమవుతున్నారు. కనీసం దోమల నివారణకు ఫాగింగ్ అయినా చేయించాలని ప్రజలు కోరుతున్నారు. ప్రతీ పంచాయతీలో జ్వరపీడుతుల సంఖ్య రోజురోజుకు పెరుగుతుంది. నేలకొండపల్లి ప్రభుత్వ హస్పిటల్‌లో రోజుకు 250 నుంచి 300 వరకు ఓపీ వస్తుందంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికైనా అధికారులు స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.


ఖమ్మం రూరల్: పోలిశెట్టిగూడెంలో..


నేలకొండపల్లి: డ్రైయినేజీలో పేరుకుపోయిన మురుగు, చెత్తాచెదారం

నేడు పొంగులేటి సమీక్ష

ఇదిలా ఉండగా రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం రూరల్ మండలంలోని పారిశుద్ధ్యంపై సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించనున్నారు. దీంతో అధికారులు, కార్యదర్శులు ఉరుకులు, పరుగుల మీద పనులు చేయిస్తున్నా పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నాయి. దీంతో అధికారులు ఎటొచ్చి ఏమవుతుందోనని ఆందోళన చెందుతున్నారు.

డ్రైయినేజీలో మురుగు తొలగించట్లే



నాలుగు నెలలుగా డ్రైయినేజీలో పేరుకుపోయిన మురుగు తొలగించట్లేదు. అధికారులకు చెప్పినా ఎవరూ పట్టించుకోవడంలేదు. వీధిలైట్లు వెలగక పది రోజులైంది. మిషన్‌భగీరథ నీళ్లు రాక నెలరోజులైంది. గ్రామంలో సంగం వరకు విషజ్వరాలతో బాధపడుతున్నారు. అధికారులు కల్పించుకొని పారిశుద్ధ్యం పనులు చేపట్టాలి.
– బచ్చలకూర బాలరాజు, పోలిశెట్టిగూడెం

అధికారులు స్పందించాలి



వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు రాకుండా ముందుస్తు చర్యలు తీసుకోవాలి. పంచాయతీ కార్యదర్శులు, స్పెషల్ ఆఫీసర్లు స్థానికంగా ఉండేలా జిల్లా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలి. వ్యాధులు బారిన పడి ఆస్పత్రి వైపు పరుగులు తీస్తున్నారు. పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి.
– రచ్చా నరసింహారావు, చెన్నారం, మాజీ ఎంపీపీ, నేలకొండపల్లి

పంచాయతీలపై నిర్లక్ష్యం తగదు



పంచాయతీలకు నిధులు ఇవ్వకుండా పనులు ఎలా చేస్తారు. వానలు ప్రారంభమైనందున కొత్త నీరు రాకతో వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వం పంచాయతీలకు నిధులు కేటాయించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.
– కమదన ప్రవీణ్, తిరుమలాపురం

పారిశుద్ధ్య పనులు చేయిస్తున్నాం..

ఇప్పటికే పారిశుద్ధ్య పనులు ప్రారంభించాం. పేరుకుపోయిన మురుగునీటిని తొలగిస్తున్నాం. మండల వ్యాప్తంగా కార్యదర్శులను అప్రమత్తం చేసి పారిశుద్ధ్యంపై చర్యలు తీసుకుంటున్నాం.
– కుమార్, ఎంపీడీఓ, ఖమ్మం రూరల్

చర్యలు తీసుకుంటాం..

గ్రామాల్లో పారిశుద్ధ్య సమస్య, దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటాం. ఫాగింగ్ చేయాలని అన్ని పంచాయతీలకు ఆదేశాలు జారీ చేశాం.
– యం.యర్రయ్య, ఎంపీడీఓ, నేలకొండపల్లి

నేడు మంత్రి పొంగులేటి పర్యటన

ఖమ్మంరూరల్: పాలేరు నియోజకవర్గంలోని ఖమ్మంరూరల్, నేలకొండపల్లి మండలాల్లోని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోమవారం పర్యటించనున్నారు. నేలకొండపల్లి మండలంలోని ముజ్జుగూడెంలో ఉదయం డిప్యూటీ సీఎం భట్టితో కలిసి ఆయన బౌద్ధస్తూపాన్ని పరిశీలిస్తారు. ఆ తర్వాత ఖమ్మంరూరల్ మండలంలోని ఆరేకోడు, ఆరేకోడు తండాల్లో సీసీ రోడ్లు, తల్లపాడు వద్ద తల్లంపాడు – పైనంపల్లి ఆర్‌అండ్‌బీ రోడ్డు విస్తరణ పనులకు మంత్రి శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం సత్యనారాయణపురంలో ఖరీఫ్ సాగు, పారిశుద్ధ్యం, అభివృద్ధి పనులపై అధికారులతో మంత్రి సమీక్షిస్తారు.

స్మితా సబర్వాల్‌పై చర్యలు తీసుకోవాలి

నేలకొండపల్లి: దివ్యాంగులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఐఏఎస్ అధికారి స్మితాసబర్వాల్‌పై చర్యలు తీసుకోవాలని జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ ధనలక్ష్మి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో దివ్యాంగులు చేపట్టిన దీక్షకు ఆదివారం ఆమె సంఘీభావం తెలిపి మాట్లాడారు. నాయకులు గొలుసు రవి, మరికంటి రేణుబాబు, ఖమ్మం కాంతారావు, మదాసు ఆదాం, రేపాకుల సూరయ్య, పీ.వీ.చలమయ్య, గరిడేపల్లి వెంకటేశ్వర్లు, భిక్షం పాల్గొన్నారు.

రైతుకు చేయూత


రైతుకు నారు అందజేస్తున్న దాతలు

రఘునాథపాలెం: మండలంలోని బూడిదంపాడుకు చెందిన కేలోత్ చంద్రం మిరపనారు మడులను ఇటీవల గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేయగా ఆదివారం బాధిత రైతుకు పలువురు ఆర్థికసాయం అందించారు. కాంగ్రెస్ నాయకులు చోటా బాబా, తుమ్మల పల్లి నరిసింహారావు చేరో రూ.2వేలు, పండిగి నుంచి అక్బర్ రూ.500, మిగతా రైతులు తమకు తోచినంత ఆర్థికసాయం చేశారు.

హర్‌ఘర్ తిరంగా కార్యక్రమం


ఖమ్మం మామిళ్లగూడెం: భగత్‌సింగ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు


ఖమ్మంఅర్బన్: పూలేకు నివాళి..

ఖమ్మం మామిళ్లగూడెం: యువత భగత్‌సింగ్‌ను ఆదర్శంగా తీసుకోవాలని బీజేపీ నాయకులు డాక్టర్ శీలం పాపారావు పిలుపునిచ్చారు. హర్‌ఘర్ తిరంగా అభియాన్‌లో భాగంగా పార్టీ ఆదేశానుసారం ఖమ్మం వన్‌టౌన్‌లోని భగత్‌సింగ్ విగ్రహాన్ని శుభ్రపరిచి, పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధులు వీరెల్లి రాజేష్‌గుప్త, మార్తి వీరభద్ర ప్రసాద్, నాయకులు పిల్లలమర్రి వెంకట్, గడీల నరేష్, డీకొండ శ్యామ్, రీగన్ ప్రతాప్, పాలెపు రాము, ఊరుకొండ ఖాదర్‌బాబా, గోలి ఫణికుమారి, వెంకటేశ్వర్లు, దాసరిమధు, విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.
ఖమ్మంఅర్బన్: బీజేపీ ఖమ్మం టౌన్ అధ్యక్షుడు కుమలి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నగరంలోని శ్రీశ్రీ సర్కిల్‌లోని జ్యోతి బా పూలే విగ్రహాన్ని శుద్ధి చేసి, పరిసరాల్లో చెత్తను తొలగించి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏడో డివిజన్ కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ, ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య, నాయకులు నీలిమ, రమేష్ వెంకన్న, అంజన్న, సీతారాములు, సురేష్, మహేష్ పాల్గొన్నారు.

శిక్షణ తరగతులను జయప్రదం చేయండి


పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

తిరుమలాయపాలెం: సిద్దిపేటలో ఈ నెల 16,17, 18 తేదీల్లో నిర్వహించనున్న పీడీఎస్‌యూ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని సంఘం జిల్లా కార్యదర్శి మస్తాన్ అన్నారు. ఆదివారం తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని ఎస్టీ బాయ్స్ హాస్టల్‌లో పోస్టర్లు ఆవిష్కరించారు. మండల కేంద్రంలో ఉన్న హాస్టల్లో నెలకొన్న సమస్యను పరిష్కరించాలని వర్షం వస్తే హాస్టళ్లు కురుస్తున్నాయన్నారు. హాస్టల్ విద్యార్థులకు పెరిగిన ధరలకు అనుకూలంగా మెస్ చార్జీలు పెంచాలని, గురుకులాల సమస్యలను పరిష్కరించాలి, స్కాలర్‌షి ఫీజు రీయింబర్స్‌మెంట్ తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని రాష్ట్ర విద్య వైజ్ఞానిక శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు గాంధీ మండల కార్యదర్శి వంశి రవితేజ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం

ఖమ్మంరూరల్: మండలంలోని తల్లంపాడులో ఆదివారం కాంగ్రెస్ ఆధ్వర్యాన ఏర్పాటుచేసిన ఉచిత వైద్యశిబిరాన్ని రాష్ట్ర మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఖమ్మంకు చెందిన శ్రీరక్ష హాస్పిటల్ వైద్యులు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం దయాకర్‌రెడ్డి మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందుతున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం పెదతండాలోని టెంపుల్ సిటీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యాన బల్లలు అందజేశారు. ఈ కార్యక్రమంలో శివారెడ్డి, రామసహాయం నరేష్‌రెడ్డి, మద్ది మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.
నేలకొండపల్లి: మండల కేంద్రంలోని రావెళ్ల భవన్‌లో నిర్వహించిన వైద్యశిబిరం విజయవంతమైంది. నెలనెలా ఉచిత వైద్య శిబిరంలో భాగంగా 176 మందికి వివిధ పరీక్షలు నిర్వహించారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు వైద్యులు, గ్రామీణ వైద్యులు, సీపీఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.


వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న దయాకర్‌రెడ్డి

తిరుమలాయపాలెంలో భారీ వర్షం


అలుగుపోస్తున్న కొక్కిరేణి చెరువు

తిరుమలాయపాలెం: మండలంలో శనివారం అర్ధరాత్రి పెనుగాలి దుమారంతో భారీ వర్షం కురిసింది. ఈ మేరకు కొక్కిరేణి, బీరోలు పాయచెరువు అలుగులు పారుతుండగా అన్ని చెరువుల్లోకి భారీగా వరద చేరి చెరువులు అలుగుల దశకు చేరుకున్నాయి. గాలికి భారీ వృక్షాలు కూలిపోగా, పత్తి చెట్లు నేలవాలిపోయి రైతులను తీవ్రంగా నష్టపరిచింది. ఇప్పటికే ఎడతెరిపి లేకుండా కురుస్తున్నా వర్షాలతో పత్తి పంటలలో అరకలు దున్నే అవకాశం లేక కలుపు పెరిగిపోతుందని, మిర్చి పంటలకు దుక్కులు తయారు చేసుకోవడం కూడా ఇబ్బందిగా మారిందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి


మాట్లాడుతున్న బండి రమేష్

కూసుమంచి: ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని సీపీఎం పాలేరు డివిజన్ ఇన్‌చార్జ్ బండి రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం కూసుమంచిలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రైతులకు ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు షరతులు లేకుండా రూ.2 లక్షల రుణమాఫీ చేయాలన్నారు. ప్రస్తుతం రుణమాఫీ చేసినప్పటికీ కొందరు రైతులు పొందలేకపోయారన్నారు. పార్టీ మండల ఇన్‌చార్జ్ బుగ్గవీటి సరళ, మండల కార్యదర్శి ఎడవెల్లి రమణారెడ్డి, సభ్యులు శీలం గురుమూర్తి, మల్లెల సన్మంతరావు, రాధాకృష్ణ, కర్ణబాబు, గన్యానాయక్, వీరారెడ్డి, వెంకటయ్య పాల్గొన్నారు.

నిధుల కేటాయింపులో వైఫల్యం



మాట్లాడుతున్న మాజీ ఎంపీ బాబురావు

కామేపల్లి: బడ్జెట్‌లో ఆదివాసీ, గిరిజనులకు నిధులు కేటాయింపులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా వైఫల్యం చెందాయని మాజీ ఎంపీ, ఆదివాసీ గిరిజన సంఘం జాతీయ నాయకులు డాక్టర్ మీడియం బాబురావు విమర్శించారు. ఇటీవల అనారోగ్యానికై గురై విశాంత్రి తీసుకుంటున్న సీపీఎం నాయకులు దుగ్గి కృష్ణను ఆయన నివాసంలో ఆదివారం పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. గిరిజన సాధికారిత అనే పేరుతో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ అధికారులు, మంత్రులు చెబుతున్నారు తప్పా వాటిని ఆచరించడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పనిచేసి ఆదివాసీ,గిరిజనులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బండారు రమేష్, నాగు తదితరులు పాల్గొన్నారు.

ముత్యాలమ్మ జాతర


మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు

ఖమ్మంఅర్బన్: నగరంలోని 2, 4 డివిజన్ల పరిధిలోని పాండురంగాపురంలో రజక సంఘం జిల్లా నాయకులు తంగెళ్లపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం ముత్యాలమ్మ తల్లి జాతర ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలతో ఊరేగింపుగా చేరుకొని మొక్కులు చెల్లించారు. దేవరకొండ నాగేశ్వరరావు, కొండల్, రామారావు, సీతారాములు, నరసింహారావు, నవీన్, రవి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బోనాలు.. తీజ్ వేడుకలు..


ఖమ్మంరూరల్: బోనాలతో మహిళలు..


ఖమ్మంగాంధీచౌక్: విద్యుద్దీపాల వెలుగుల్లో నగరంలోని ముత్యాలమ్మ గుడి

ఖమ్మంరూరల్: మండలంలోని ఎం.వెంకటాయపాలెంలో ఆదివారం శ్రావణమాస ముత్యాలమ్మతల్లి బోనాల నిర్వహించారు. మహిళలు బోనాలు ఎత్తుకుని ఊరంతా తిరిగి అమ్మవారికి బోనాలు సమర్పించారు.
ఖమ్మంగాంధీచౌక్: నగరంలోని త్రీ టౌన్ 36వ డివిజన్ రజకవీధిలో రజక కుటుంబ సభ్యులు ముత్యాలమ్మ అమ్మవారికి బోనాలను చెల్లించి మొక్కులు తీర్చుకున్నారు. కార్పొరేటర్ పసుమర్తి రామ్మోహన్ రావు, నాయకులు ఎర్రం బాలగంగాధర్ తిలక్, పిల్లుట్ల కృష్ణ, నాగరాజు, వెంకన్న, శ్రీను, తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.
ఖమ్మంమయూరిసెంటర్: నగరంలోని 46వ డివిజన్‌లో రజక కుటుంబాల ఆధ్వర్యంలో కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ ఆధ్వర్యంలో అమ్మవారికి బోనం చెల్లించి మొక్కులు చెల్లించారు. పగిళ్ల బుచ్చిబాబు, సీతారాములు, తంగెళ్ల శ్రీను, జల్లేపల్లి సులోచన తదితరులు పాల్గొన్నారు.


ముత్యాలమ్మ గుడి వద్ద..


ఖమ్మంమయూరిసెంటర్:46 డివిజన్‌లో..

కామేపల్లి: గిరిజనుల సంస్కృతి సంప్రదాయానికి ప్రతీకైనా తీజ్ వేడుకలను తండాల్లో ఘనంగా జరుపుకున్నారు. గిరిజనులు వేడుకల్లో పాల్గొన్ని వాగులు, చెరువుల్లో గోధుమ బుట్టలు నిమజ్జనం చేశారు.

ఖమ్మంఅర్బన్: నగరంలోని బాలపేటతండాలో తీజ్ వేడుకలు నిర్వహించారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మానుకొండ రాధాకిషోర్, మాజీ సర్పంచ్ బాషా, రామచంద్రు పాల్గొన్నారు.


కామేపల్లి: గరిడేపల్లిలో..


ఖమ్మంగాంధీచౌక్: బంజారా భవన్‌లో తీజ్..


ఖమ్మంఅర్బన్: బాలపేటతండాలో ..